# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 24 | మార్చి | 2025 | పేజీలు: 4


## కాసుల బాలరాజ్ కాంగ్రెస్ నాయకుల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారు



మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్!

2

# నీటి తొట్ల వెలవెల
# పశువులు విలవిల!

### పట్టించుకోని అధికారులు

### నిర్వహణ లేక శిథిలమైన తొట్లు.. తీరని మూగజీవాల దాహం




**ఎల్లారెడ్డి మార్చి -23( ప్రజా జ్యోతి )** వేసవిలో పశువుల దాహం తీర్చడానికి గత ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించింది. తొట్ల నిండా నీరు నింపడంతో ఉదయం, సాయంత్రం పశువులు, గొర్రెలు, మేకలు తమ దాహార్తిని తీర్చుకునేవి. ప్రస్తుతం చుక్క నీరు లేక నీటి తొట్లు వెలవెలబోతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఎంతో కాలంగా నిరుపయోగంగా ఉండటంతో వాటికి పగుళ్లు వచ్చి, నెర్రెలుబారి శిథిలావస్థకు చేరుకున్నాయి.పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు వాటి నిర్వహణ బాధ్యతను గాలికొదిలేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. పైగా ఎండాకాలంలో భూగర్భ జలాలు పడిపోవడంతో మండలంలోని చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయే దశకు ఉన్నాయి . తాగడానికి నీళ్లు లేక గుక్కెడు నీటి కోసం ..మిగతా 2లో



## విద్యార్థి సేన ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కి
# కొవ్వొత్తులతో ఘన నివాళి

### ఉరికొంబను ముద్దాడిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్
### కొత్మీర్కర్ వినయ్ కుమార్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23.** కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో అగ్రనాయకుడిగా నిల్చిన మహానాయకుడు అన్నారు. ఆయన జీవితం, పోరాటం, ఆలోచనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దృక్పథాన్ని, మానవ హక్కుల రక్షణను ప్రోత్సహించాయి. భగత్ సింగ్ ధైర్యం, త్యాగం, స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం సమాజంలో మార్పు కోసం, అసమానతలకు వ్యతిరేకంగా నిలబడడానికి, యువతను ప్రేరేపించాయి అన్నారు. భగత్ సింగ్ ..మిగతా 2లో

## రాష్ట్ర ప్రభుత్వం తరఫున
# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 23. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పొచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం సోదరులు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న పండుగ రంజాన్, ఈ మాసంలో ముస్లిం సోదరులు భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమ పద్ధతిలో ఉంచుకొని క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్నారు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





## సీఈఐఆర్ ద్వారా ట్రస్ట్ చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్సై స్రవంతి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) మార్చి 23.** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం పోగొట్టుకున్న ఫోన్ ను సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి బాధితురాలు పద్మకు ఫోను అప్పగించిన ఎస్ఐ స్రవంతి. ఫోన్ పోయిందనీ దోమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి అప్పగించడం జరిగిందని ఆదివారం తెలిపారు. ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లయితే సిఈఐఆర్ కి అప్లై చేసుకోవాలి లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వాలని తెలిపారు.



## లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికై విరాళం

**మాచ రెడ్డి ప్రజాజ్యోతి మార్చి 23.** మాచారెడ్డి మండలం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తమ వంతు సహాయంగా పురం తిరుపతిరావు -కవిత నర్మాల వాస్తవ్యులు తమ కుమారుడి మొదటి నెల వేతనం రూపాయలు.51016/-విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కి అందజేశారు, అనంతరం దాతలను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది, కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు ఆలయ అర్చకులు జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సేన ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కి కొవ్వొత్తులతో ఘన నివాళి

**మొదటి పేజీ తరువాయి...**

యొక్క పోరాటం కేవలం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూల్చడమే కాకుండా, భారతదేశంలోని అన్ని వర్గాలకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ,న్యాయం కోసం తన జీవితం అర్పించిన మహానాయకుడిగా ప్రపంచం చరిత్రలో నిలిచారు. ఆయన చూపించిన మార్గంలో యు-వత ఉత్సాహంగా, ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజంలో నిజమైన మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సురేష్, నాగరాజు, గోరవ్, కళ్యాణ్, జాదవ్, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నీటి తొట్ల వెలవెల పశువులు విలవిల!

**మొదటి పేజీ తరువాయి...**

అల్లాడుతున్నాయి. రైతులు, జీవాల పెంపకందారులు బిందెల ద్వారా ఇంటి నుంచి నీరు తీసుకెళ్లి వాటి దాహార్తిని తీరుస్తూ నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.వృథాగా మారిన నీటి తొట్లు మండలంలోని హాజీపూర్ తండా, సోమార్ పేట్, కట్టాకింది తండా, తిమ్మాపూర్, మీసన్ పల్లి, జెత్య తండా, వెల్లుట్ల, కళ్యాణి, తదితర గ్రామపంచాయతీల్లో నీటి తొట్ల వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో తాగునీరు లేక మూగజీవాలు విలవిలలాడుతున్నాయి. ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన నీటి తొట్లు వృథాగా మారాయి. ఎల్లారెడ్డిలో పలు నీటి తొట్లు ఇప్పటికే నేలమట్టమయ్యాయి. కొన్ని నీటి తొట్టిని పూర్తిగా పూడ్చివేశారు. పలు గ్రామాల్లో గోడలు కూలిపోయి అధ్వానంగా మారాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ఇలా ఎన్నో నీటి తొట్లు నీరులేక నిరుపయోగంగా మారాయి. జీవాల పెంపకం అధికంగా ఉన్న గ్రామాల్లో నీటి తొట్లను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. శిథిలావస్థలో ఉన్నవాటికి మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలని జీవాల పెంపకందారులు కోరుతున్నారు. అవసరమైన గ్రామాల్లో నూతనంగా నీటి తొట్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. నీటి తొట్లను ఉపయోగంలోకి తీసుకురావాలి నీటి తొట్లలో నీరు లేకపోవడంతో పశువులకు సకాలంలో తగిన నీరు అందించడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పశువులు, గొర్లు, మేకలు మేత మేసిన తరువాత వాటికి తాగడానికి నీరు లేక గోసపడుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలి.

### నిత్యం పశువుల తొట్లలో తగినంత నీరు నింపి జీవాల దాహార్తి తీర్చాలి

పలు చోట్ల ఎండాకాలంలో చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పశువులకు నీరు దొరకడంలేదు. రైతులు ఇంటికొచ్చాక జీవాలు, పశువులకు నీరు తాగించాల్సిన



దుస్థితి నెలకొన్నది. పంచాయతీ కార్యదర్శులు నీటి తొట్ల నిర్వహణపై నిర్లక్ష్యం వీడాలి. నీటి తొట్లలో నీరు నింపితే జీవాల పెంపకందారులు, రైతులకెంతో మేలు జరుగుతుంది.

**సభావత్ శంకర్ రైతు హాజీపూర్ తండా**

### పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలి

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న నీటి తొట్లను నీటితో నింపేందుకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు సహకరించాలి. నిరుపయోగంగా ఉన్న నీటి తొట్లను ఉపయోగంలోకి తీసుకురావాలి. అవసరమైతే పంచాయతీ ట్రాక్టర్లతో పశువుల తొట్లు నింపేందుకు కృషి చేయాలి. పంచాయతీ కార్యదర్శులకు ప్రజాప్రతినిధులు సైతం సహకరించాలి. సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

**ఎంపీఓ ప్రకాష్ -ఎల్లారెడ్డి**

# ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బాలనర్సు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23.** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈనెల 25 న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయితీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జిల్లా అద్యక్షులు బాలనర్సు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ పంచాయతీ కార్మికుల కు ప్రభుత్వం మే వేతనాలు ఇస్తామని చెప్పి 15 నెలలు కావస్తున్నా ఈనాటికీ పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం అసెంబ్లీ లో చర్చించి గ్రామ పంచాయతీ సిబ్బంది ని పర్మినెంట్ చేయాలని, వేతనాలు ప్రభుత్వం మే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలి చాలని వేతనం తో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించలంటె పోరాటాలె శరణ్యం అని కావున జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికులు ఈ నెల 25 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

# కాసుల బాలరాజ్ కాంగ్రెస్ నాయకుల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారు

### మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్!

**(ప్రజా జ్యోతి) ఆర్ సి బాన్సువాడ మార్చ్ 23.** బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇక్బాల్ ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 15 లక్షలతో షాదిఖానా నిర్మాణం చేపడితే బిల్లులు ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేయడంతోనే గుండెపోటుతో మృతి చెందారని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అన్నారు. ఆదివారం బీర్కూరు మండలం మల్లాపూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్బాల్ నాలుగు నెలల నుంచి అనారోగ్యంతో ఉండి మృతి చెందారని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. ఇక్బాల్ కొన్ని రోజుల క్రితం వరకు అందరితో కార్యకర్తలతో ఇఫ్తార్ విందులో పాల్గొని కొన్ని శుభకార్యాలలో కూడా పాల్గొన్నాడని ఆయనకు ఎలాంటి అనారోగ్యం లేదని మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం వలననే హార్ట్ స్ట్రోకు వచ్చిందని అన్నారు. మంచి హెూదాలో ఉన్న కాసుల బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల గురించి తప్పుగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలందరికీ సమన్యాయం చేస్తామని అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి 1994 నుంచి 2023 వరకు ప్రతి ఎన్నికల్లో ఒక్క రూపాయి ఆశించకుండా పనిచేశానని, రూ. కోట్లు సంపాదించానని కాసుల బాలరాజ్ తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇల్లీగల్ గా ఒక్క రూపాయి సంపాదించిన నేను దేనికైనా సిద్ధమని మండిపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి గణేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

## జుక్కల్ నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మిస్తాం.. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 23 పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం ఆయన చూపిన మార్గం సదాబి బిఅనుసరణీయమని, వారి జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని, ఆయన బోధనలు ఆదివాసీ, గిరిజన సమాజ అభ్యున్నతికి తోడ్పడటమేగాక, సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చాయని పేర్కొన్నారు.శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా సేవాలాల్ మహారాజ్ నిలిచారని.. సమాజంలో ఉన్న అసమానతలను మరియు సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు తన చివరి శ్వాస వరకు కృషి చేశారన్నారు.సేవాలాల్ మహారాజ్ బోధనలను సమాజంలోకి తీసుకెళ్లడంతో పాటు మనవంతుగా వాటిని పాటించడానికి కృషి చేద్దాం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.అదేవిధంగా బంజారా సోదరుల కోరిక మేరకు జుక్కల్ నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో బంజారా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రి ఇంట్లో నూతన సంవత్సర పంచాంగం వేద పండితుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 23. హైదరాబాదులోని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వగృహంలో నూతన సంవత్సర పంచాంగంను వేద పండితుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాను అధ్యక్షులు వాసు దేవశర్మ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దీప దూప నైవేద్య పూజారుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా నే ఉంటుంది అని అన్నారు. అధ్యక్షులు వాసు దేవరావ్ మాట్లాడుతూ త్వరలోనే ధూప దీప నైవేద్య పూజారులు వేయిల మందితో మంత్రి తో కలుద్దాం అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామన్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీదర్,ధూప దీప నైవేద్య సంఘం కార్యదర్శి వజ్జల ప్రసాద్, శర్మ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శీర్ల వంచ కృష్ణ మా చార్యులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజనప్ప స్వామి, 33జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పురోహితులు 235 మంది పాల్గొన్నారు.









# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రామారెడ్డి మార్చ్ 23 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన తోటి మిత్రుడు బిట్ల రవి అకాల మరణం చెందడం తో అతని కుటుంబానికి స్నేహితులు 10000/- రూపాయలు ఆర్థిక సాయం మరియు 50 కిలోల బియ్యం అందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో నర్సారెడ్డి, దోమల శ్రీధర్ , డాక్టర్ సుధాకర్,కాముని కృష్ణ, గుర్జకుంట స్వామి, భూపతి నాగరాజు,కట్లేకుంట రవి, కుశన్నోల్ల రాజయ్య పాల్గొన్నారు.

# బిచ్కుందలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 23 పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.





# పిల్లలతో జాగ్రత్తా ? లేదంటే కష్టమే!



## డా.పోలం సైదులు, ఎమ్మే, బీఈడీ, పిహెచ్డి

**రామారెడ్డి మార్చ్ 23 (ప్రజా జ్యోతి)** ఈరోజుల్లో పిల్లలంటే ఎంతో ప్రేమ ! వారిని వారి తల్లిదండ్రులు కొట్టరు,తిట్టరు,ఎన్ని చిలిపిపనులు చేసిన,చూసిచూడనట్లు వ్యవహరిస్తారు.ప్రత్యేకంగా తండ్రులకు వారీ పుత్ర సంతానంపై అమితమైన ప్రేమ,ఎందుకంటే ఎక్కువసమయం వారితో గడపరు కదా ! అదే కారణంకావొచ్చు ! కాబోలు.తల్లి ఇంతోఅంతా భయంపెట్టిన,తండ్రి గారాబం మాత్రం కొంత ఎక్కువేనని చెప్పవచ్చు. కానీ అప్పుడప్పుడు పిల్లలకోసం భార్యాభర్తలు తగువులాడటం సర్వసాధారణమన్న విషయం అందరికి తెలిసిందే.ఇంకొక విషయమేమిటంటే పిల్లలకు సంవత్సరం దాటకముందు నుండే వారిని టీవీలకు అంకితం చేయడం లేదా మనదగ్గరున్నా స్మార్ట్ ఫోన్ లలో వీడియోలు చూపుతూ తినబెట్టడం మూలంగా,వారికి తినబెట్టాలంటే టీవీ లేదా ఫోన్ తప్పనిసరిగామారిపోయింది.ఇది అందరింట్లో జరిగే తతంగమే. కానీ ఇక్కడ ఇంకొక,ఆశ్చర్యకవిషయమేమిటంటే పాఠశాలకు కూడా వెళ్లనివయస్సులో,అక్షరం ముక్కరాకున్నా స్మార్ట్ ఫోన్ పాస్ వర్డ్ తో ఓపెన్ చేసి ఆపరేట్ చేసేస్థితిలో ఉన్నారు నేటి చిన్నారులు.దీనంతటికి కారణం ఎవ్వరంటే ముమ్మాటికీ తల్లిదండ్రులని చెప్పకతప్పని పరిస్థితి.

రెండున్నర సంవత్సరాలకే వారి అల్లరిని భరించలేక పాఠశాలకు పంపిస్తారు. పలక,బలపం పట్టుకోవడానికి రానివయసులోనే పాఠశాలకువెళ్ళి అక్కడ డీజీలతో కాలక్షేపంచేసి ఇంటికిరావడం,మళ్ళీ ఫోన్,టీవీలకే అంకితంకావడం సాధారణమైపోయింది.తల్లిదండ్రులు సైతం వారివారిపనుల్లో తీరికలేకుండా గడపడం, ఉద్యోగరీత్యా ఇద్దరు సమయం తీరికలేకుండా గడిపి అలసిపోవడమో,ఇతర ఏ పనుల్లో ఉండటం,తండ్రులు కాస్తా బయట ఎక్కువగా గడపడమో,మరీ తండ్రులకు మరే ఇతర కారణాలవల్ల పిల్లలతో ఎక్కువసమయాన్నీ గడపలేకపోతున్నారన్నది వాస్తవం.కనీసం నాన్నమ్మ, తాతయ్యలతో గడపడానికి ఉద్యోగరీత్యా వేరే గ్రామాలలో లేదా పట్టణాలలో వేరుకాపురం పెట్టడం, ఏదైతేనేమి పిల్లలకు కథలు చెప్పడం,పూర్వం గురించి, భవిష్యత్ గురించి మంచిమాటలు వినడానికి అదృష్టాన్నీ నేటిచిన్నారులు నోచుకోవడం లేదన్నది వాస్తవం.గతంలో రాత్రి సమయంలో ఎనిమిది గంటలకల్లా భోజనం పూర్తిచేసుకోని,ఇంటి ఆరుబయట పడుకోని ఆకాశంవైపు చూస్తూ,నక్షత్రాల గురించి ఎన్నోకథలను అల్లి అందులో నీతిని భోదిస్తూ,ఐకమత్యం గురించి,మన సంస్కృతీ, సాంప్రదాయాలు,కట్టుబాట్లు గురించి,పెద్దల యెడల ఎలా ప్రవర్తించాలో ఇలా ఎన్నోవిషయాలను తెలియజేసేవారు.ఆనాడు పాఠశాలకు వెళ్లకపోయినా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పేవారు.కానీ నేడు ఆ కథలు చెప్పేవారు అసలే లేరు,అక్కడక్కడా ఉన్నా పరిణామక్రమంలోని మార్పువల్లో లేదా మరే ఇతరకారణాల ప్రభావం మూలంగా,పిల్లలు వినడానికి సిద్ధంగా లేరు పైగా మనం చెప్పడానికి ప్రయత్నిస్తే వినకపోగా,తిరిగి వారే పలు సారంలేని పిచ్చికతలెన్నో చెప్పడం జరుగుతున్నది. వీటన్నింటి మూలంగా వచ్చేతరానికి భవిష్యత్ లో సక్రమంగా ఎలా నడుచుకోవాలో తెలియజేయలేని పరిస్థితి దాపురించిందనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.

### కనీసం పాఠశాలలోనన్నా ఏమైనా...!

నేర్చుకుంటారనుకుంటే అక్కడా అన్నీ ర్యాంక్ ల్ను,బట్టి చదువులు,'సదువు చారెడు - బలపాలు దోచెడు' అనేవిదంగాతయారయ్యిందనడంలో నిజం లేకపోలేదు. ఇదిలానే కొనసాగితే సమాజానికి ఎలాంటి ఉత్పత్తినిస్తున్నామో ! ఆలోచించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఎంతైనా ఉన్నది.ఉన్నత పాఠశాలకు వచ్చేసరికి ఇక్కడ తల్లిదండ్రుల భయం,అక్కడా ఉపాధ్యాయుల భయం లేకుండా నేటి సాంకేతిక పరిజ్ఞానానికిలోనై ,ఏం చేస్తున్నారో,వారి పరిస్థితి ఎక్కడికి దారితీస్తుందో తెలియని పరిస్థితి దాపురించిందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు.కొంతమంది యువకులు వృద్ధాప్యములోనున్న వారి తల్లిదండ్రులను అనాధాశ్రమాలలో ఉంచితే ,ఇంకొంతమంది తమ పిల్లలకు నాణ్యతమైన విద్యనందించడానికి పట్టణాలలో గల కార్పొరేటు పాఠశాల యొక్క వసతి గృహాలలో వుంచడమనేది, పిల్లలకు మరియు వారి నానమ్మతాతయ్యల ఎడబాటుకు దారితీయడానికి కారణం వారి తల్లిదండ్రులని చెప్పడంలో ఏలాంటి భయమక్కరలేదు.ఇలా జరగడం మూలంగా పిల్లలకు తెలియాల్సిన ముఖ్య విషయాలు వారికి చేరడం లేదన్నది సత్యం.ఇంకో విషయమేమిటంటే నేటి పరిస్థితులలో పిల్లలకు ఎవ్వరి భయం లేకపోవడమనేది క్రమశిక్షణ రాహిత్యానికి దారితీసి,చెడు సాహసానికి పురిగొల్పి ప్రక్కదారి పట్టిస్తుంది.తరగతిగదిలో నలుగురు మంచి నడవడిక కలిగిన మిత్రులతో సాహసం చేస్తే చెడ్డవాడు సైతం మంచివాడిగా మారడానికి వీలవుతుంది.కానీ నలుగురు చెడ్డ వారితో సాహసంచేస్తే మంచివాడు సైతం వారిలా మారాల్సిందే.

### నేడు పాఠశాల విద్యలోనే విద్యార్థులు..!

వివిధ చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు.గతంలో పట్టణాలు, నగరాలలో కాలేజీ విద్యార్థులను లక్ష్యం చేసుకోని కొన్ని ప్రైవేటు వ్యాపారులు విదేశాలనుండి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ ను తెప్పించుకోని విద్యార్థులకు అలవాటు చేసి ఆర్థికపరమైన వ్యాపారం చేసేవారు.కానీ అదికాస్తా నేడు పాఠశాల స్థాయిదాకా రావడం బాధాకరం.ఇక్కడ ఇంకొక విషయాన్నీ జాగ్రత్తగా గమనించాల్సిన అవసరం ఉన్నది.గ్రామాల నుండి ఇలాంటి పాఠశాలలో ప్రవేశించి ఇలాంటి దురలవాట్లకు అలవాటుపడి ఆ పాఠశాల నుండి తమ గ్రామంలోని పాఠశాలలో మళ్ళీ ప్రవేశిస్తే అక్కడి దురలవాట్ల రుచిని ఇక్కడి స్నేహితులకు తెల్పడం,చూయించడం అలా చిన్నచిన్న నగరాలకు కూడా వ్యాపించి పాఠశాల వయసులోనే విద్యార్థులు ఇలాంటి దురలవాట్లకు బానిసలుకావడం చాలా దురదృష్ట్యకరమైన విషయమని చెప్పకతప్పదు. ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే తల్లిదండ్రులకు వారి పుత్రరత్నాలు ఎలాంటి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారో తెలుసుకోలేని స్థితిలో వున్నారు.వీటంతటికి కారణం తల్లిదండ్రులు తమ పిల్లలకు పాకెట్ మనీ అంటూ డబ్బులివ్వడం అడిగిందల్లా ఇప్పించడం,గార్వం ఎక్కువుగా పెట్టి,గుడ్డిగా నమ్మేయడం.ఎలాంటి నిఘాలు గానీ,తనిఖీలు గానీ చేయకుండా కనీసం ఏం చదువుతున్నాడు,జ్ఞానంలో ఏమైనా మెరుగైనాడా ! ఇంకేవన్నా సమస్యలున్నాయా అంటూ అరాతీస్తూ పరిశీలించడం లాంటివి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక చేయాల్సిన పనులు.లేదంటే మనపిల్లలు మనకు దక్కని పరిస్థితులు వస్తున్నాయి.పాఠశాలలో సైతం ఉపాధ్యాయులు ఏలాంటి తీసుకోలేని పరిస్తితి ఎందుకంటే ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అటు ప్రభుత్వాలు పిల్లలపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా బోధించాలని నియమాలు పెట్టడం, పాఠశాల యాజమాన్యాలు సైతం విద్యార్థులు తప్పుజేస్తే అతనిపై చర్యలు తీసుకుంటే పాఠశాలకు ఎగనామం పెడతాడు.అతను కట్టే ఫీజును కోల్పోతామనే ధోరణితో నియమాలు పెట్టి అనుసరిస్తూ విద్యార్థికి అనుకూలంగా నడుచుకుంటూ వ్యహరిస్తుంది.అందుకే నేటి విద్యార్థులు అలా తయారవ్వడానికి వీరు కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. ఏది ఏమైనా జరగరానిది జరిగితే విద్యార్థుల తల్లిదండ్రులకే ఎక్కువ భాదకలుగుతుంది.కావున చిన్నతనం నుండి పిల్లల పెంపక విషయంలో జాగ్రత్తలు తీసుకుంటేనే సమాజానికి ఉత్తములను,ఇచ్చినవాళ్ళమవుతాము.కానీ అతిప్రేమ,గారాభం,పట్టించుకోకపోవడం లాంటివి అనుసరిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా ఈ విషయంపట్ల ఆలోచనచేసి,సత్ఫలితాలనిచ్చే విదంగా పిల్లల తల్లిదండ్రులు పెంచడానికి ప్రయత్నించాలని ఆశిద్దాం.

---

## బోయవాడలో సీసీ రోడ్డు
# పనుల ప్రారంభం
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి

కాటేపల్లి గ్రామంలో బోయవాడ కాలనీలో ఆదివారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వము అధిక ప్రాదాన్యత కల్పిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లప్ప సి పటేల్ (మాజీ ఉపసర్పంచ్), గంగాగౌడ్ (చిన్న కొడప్గల్ సొసైటీ వైస్ చైర్మన్), చాంద్ పాషా, రాంచందర్, శంకర్, అశోక్, రవీందర్ (ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు), మొగుల గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మోహిద్దీన్, హన్మండ్లు, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

